## 14 నుంచి కార్తీక మాస ప్రత్యేక పూజలు

పరకాల, నవంబర్ 8 : పట్టణంలోని శ్రీ భవానీ కుంకుమేశ్వర ఆలయంలో ఈ నెల 14 నుంచి కార్తీక మాస ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు ఆలయ ఆవరణలో ఆయన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి డిసెంబర్ 13 వరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ వంశానుగత అర్చకుడు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



టెక్స్‌టైల్ పార్కును పరిశీలిస్తున్న ఎలుకుర్తి గ్రామ యువకులు

## చల్లా కృషితోనే టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు

### చల్లా యువసేన మండల అధ్యక్షుడు రాజేందర్

గీసుగొండ, నవంబర్ 8: ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కృషితోనే మండలానికి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు వచ్చిందని చల్లా యువసేన మండల అధ్యక్షుడు రాజేందర్ అన్నారు. బుధవారం టెక్స్‌టైల్ పార్కును మండలంలోని ఎలుకుర్తి గ్రామ యువకులు సందర్శించారు. పార్కులో ఏర్పాటైన గణేశా కంపెనీ, కైటెక్స్ కంపెనీలను పరిశీలించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను యువత నమ్మవద్దన్నారు. టెక్స్‌టైల్ పార్కులో ఇప్పటికే రెండు కంపెనీలు నడుస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కంపెనీల ఏర్పాటుకు నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ఇక్కడ టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేసినందుకు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలో వస్తే పార్కులో మరిన్ని కంపెనీలు వచ్చి ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. ప్రజలు ఆలోచించి ధర్మారెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యువకులు సందీప్, నాగరాజు, పవన్, కల్యాణ్, యువరాజ్, శ్యామ్, చందు, భాస్కర్, నరేశ్, శ్రీకాంత్, సుమన్, చింటు, మధు, అఖిల్, వినోద్ పాల్గొన్నారు.

## కంది పంటలో జాగ్రత్తలు పాటించాలి



ధర్మారంలో పంటను పరిశీలిస్తున్న సారంగం

గీసుగొండ, నవంబర్ 8: రైతులు కంది పంట సాగులో తగిన జాగ్రత్తలు పాటించాలని జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్ సారంగం సూచించారు. గ్రేటర్ 16వ డివిజన్ ధర్మారం గ్రామంలో బుధవారం కంది పంట క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రవికుమార్, ఏఈవో విజయ్‌నాయక్, హుస్సేన్, రైతులు పాల్గొన్నారు.

**వ్యవసాయ విద్యార్థుల ప్రదర్శన**

నడికూడ : ఎస్ఆర్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ డీన్ భూపాల్ రాజ్ ఆధ్వర్యంలో అగ్రికల్చర్ విద్యార్థులు మండల కేంద్రంలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సోషల్ మ్యాప్, రిసోర్స్ మ్యాప్, వివిధ రకాల పంటల గురించి చార్టు వేసి, వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సుదర్శన్, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సేవా గుణాన్ని కలిగి ఉండాలి

పరకాల, నవంబర్ 8 : విద్యార్థులు సేవా గుణాన్ని కలిగి ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీ సంతోష్‌కుమార్ అన్నారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు బుధవారం ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గ్రామాల్లో సేవ చేసే అవకాశం అరుదుగా లభిస్తుందన్నారు. దీన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జీ ఓదెలు, అధ్యాపకులు రుణ, ఇందిరాదేవి, కుమారస్వామి, రాజయ్య, అశోక్ మోరె, రవికుమార్, అనిల్‌కుమార్, సుష్మిత, రాజశ్రీ, సంజయ్, స్వప్న, శ్రీనివాస్, రఫీ, రాజు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గొడవలు పడొద్దు : సీఐ

నడికూడ, నవంబర్ 8 : వచ్చే ఎన్నికల్లో యువత గొడవలకు పాల్పడవద్దని పరకాల సీఐ జూపల్లి వెంకటరత్నం అన్నారు. బుధవారం రాత్రి జాగృతి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ముస్త్యాలపల్లి గ్రామంలో కళాజాతా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత మత్తుకు బానిస కావొద్దన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు. బాల్య వివాహాలు, సీసీ కెమెరాలు, డయల్ 100పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొట్ల సంధ్యా రవి, ఎస్సై రమేశ్ నాయక్, కళాబృందం బాధ్యులు నాగమణి, విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ, శ్రీనివాస్, చిరంజీవి, విక్రమ్ రాజు పాల్గొన్నారు.



ఖిలావరంగల్ : కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న చల్లా ధర్మారెడ్డి



దామెర : బీఆర్‌ఎస్‌లో చేరిన వారిని ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

# కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమం

- కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే నట్టేట మునిగినట్లే
- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- బీఆర్‌ఎస్ పార్టీలో చేరికల వెల్లువ



పరకాల : మద్దతు తెలిపిన ముదిరాజ్ సంఘం బాధ్యులతో ఎమ్మెల్యే చల్లా

పరకాల, నవంబర్ 8 : సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్మితే నట్టేట ముంచుతారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల పట్టణానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ వల్ల తెలంగాణ ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారన్నారు. తెలంగాణ ప్రజలు మళ్లీ ఆ కష్టాలు తెచ్చుకోవద్దన్నారు. మతం పేరుతో బీజేపీ రాజకీయం చేస్తూ ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నదన్నారు. సంక్షేమ పాలన అందిస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై విపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇక్కడ అమలవుతున్న సంక్షేమ పథకాలను ఎందుకు ఇస్తలేరో ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. కుల వృత్తులకు పూర్వవైభవం తీసుకువచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. ముదిరాజ్‌లకు ఉచిత చేప పిల్లలను పంపిణీ చేసి, వారి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు తోడ్పాటునందించారన్నారు. అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్‌కు అందరూ అండగా నిలుస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యేకు మద్దతు తెలిపిన వారిలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బోయిని రాజేశ్, నాయకులు గొడుగు కుమారస్వామి, గొడుగు నాగరాజు, అల్లె రాజు, యాట రమేశ్, చిన్న నర్సయ్య, సమ్మయ్య, పాని, చిన్న సమ్మయ్య, అల్లే రమేశ్, దామ సతీశ్, బోయిని చేరాలు, సాదు రాజు, దామ అశోక్ అయిలయ్యతో పాటు 100 మంది ముదిరాజ్ సంఘం సభ్యులున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నిప్పాని సత్యనారాయణ, సోదా రామకృష్ణ, పల్లెబోయిన అశోక్, రేగూరి విజయపాల్ రెడ్డి, బండి శ్రీధర్, దామ అనిల్, గొడుగు నాగరాజు, బండారి జైపాల్ పాల్గొన్నారు.



ఆత్మకూరు : ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న పెద్దాపురం బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

**బీఆర్‌ఎస్‌లో యువకులు చేరిక**

ఆత్మకూరు : బీఆర్‌ఎస్ పార్టీతోనే యువతకు భవిష్యత్ ఉందని పరకాల ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల యువకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి ఆకర్షితులై యువత పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో కొత్త సుధాకర్, కోడెపాక బాబు, కొత్త సుమన్, పోలెపాక హరీశ్, కొత్త కార్తీక్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సావురే రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**బొల్లికుంటలో..**

ఖిలావరంగల్ : గ్రేటర్ 17వ డివిజన్ బొల్లికుంటలో కాంగ్రెస్‌కు చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. చల్లా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఇల్లందుల వినయ్, సందీప్, వంశీ, కందికి విష్ణువర్ధన్, దొంతి పవన్, పసునూరి అమృత, శాతాల ప్రభాకర్, సంపూర్ణ, బానోత్ శంకర్, రాజ్‌కుమార్, పసునూరి అనిల్‌కుమార్, రఘు, వినోద్, సాధువాల క్రాంతి ఉన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గద్దె బాబు, ఖిలావరంగల్ పీఏసీఎస్ వైస్‌చైర్‌పర్సన్ సోల్తీ భూమాత పాల్గొన్నారు.

**దామెర మండలంలో..**

దామెర : మండలంలోని ల్యాదెళ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెల్ల ప్రవీణ్ యాదవ్, రెండో వార్డు సభ్యుడు కానుగుల శివరాజు, బత్తుల రవీందర్, మిర్యాల అమరేందర్, యాదవ సంఘం నాయకులు జెల్ల సంతోష్ యాదవ్, సంగాల రంజిత్, కసోజ్వల రమణాచారి, బండి నాగరాజు, సింద రాజు, జెల్ల నరేశ్, సురేశ్, నవీన్, చిన్నబోయిన పవన్‌యాదవ్, కలిపాక రాజు, కొలిపాక మధు ఉన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ, మాదాసు వెంకన్న, కన్నెబోయిన రమేశ్, సతీశ్, ఇన్‌చార్జి సురేందర్‌రావు, ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే, పులుకూర్తి గ్రామ కాంగ్రెస్ నాయకులు అడ్వాల భిక్షపతి, కాశెట్టి రాజు, కాశెట్టి కిషన్, మాదారపు నర్సయ్య, పెండ్లి తిరుపతి, బూతం రాకేశ్, పెండ్లి కృష్ణ, బీజేపీకి చెందిన పెరుగు నవీన్ తదితరులు ఎమ్మెల్యే చల్లా సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమాల్లో సర్పంచ్ గోవిందు అశోక్, ఉపసర్పంచ్ మెంతుల రాజు, కాశెట్టి సదానందం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చల్లాను భారీ మెజార్టీతో గెలిపించాలి



మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న చల్లా జ్యోతి

నడికూడ, నవంబర్ 8 : నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వారి కష్టాలను పంచుకునే నాయకుడు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి చల్లా జ్యోతి కోరారు. బుధవారం మండల కేంద్రంలో ముఖ్య నాయకులతో కలిసి ఆమె ఇంటింటా ప్రచారం చేపట్టారు. గ్రామంలోని మహిళలు మంగళ హారతులతో చల్లా జ్యోతికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరకాల నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యేని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలన్నారు., భారీ మెజార్టీతో అసెంబ్లీకి పంపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఊర రవీందర్‌రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతిరెడ్డి, నాయకులు నందికొండ జయపాల్‌రెడ్డి, భీముడి నాగిరెడ్డి, మచ్చ రవీందర్, నెవరుగొమ్ముల ప్రభాకర్‌రావు, యూత్ అధ్యక్ష, కార్యదర్శులు బొల్లారం అనిల్, సురబు శ్రీకాంత్, ఎఎంసీ డైరెక్టర్ పోచంపల్లి రఘుపతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి



దేవులా(ఫైల్)

గీసుగొండ, నవంబర్ 8 : విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన 15వ డివిజన్ రెడ్డిపాలెం గ్రామంలో జరిగింది. పోలీసులు కథనం ప్రకారం.. ఖానాపురం మండలం మనుబోతుల గడ్డ గ్రామానికి చెందిన తేజావత్ దేవులా(58) కొన్నేళ్లుగా కుటుంబంతో కలిసి రెడ్డిపాలెంలో ఉంటూ కౌలుకు భూమి తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. రోజు మాదిరిగానే పొలం వద్దకు వెళ్లిన దేవులా ఇంటికి రాలేదు. అనుమానం వచ్చి అతడి కోసం భార్య కమలమ్మ పొలం వద్దకు వెళ్లి చూడగా కరెంటు స్తంభం వద్ద మృతి చెంది ఉన్నాడు. ఆ స్తంభానికి విద్యుత్ సరఫరా అవుతుందని, దాన్ని పట్టుకొని ఉంటాడని, దీంతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి కుమారుడు బాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు.